DB14-2-1-TE

# మీ విశ్వాసము గురించి ప్రపంచము అడిగే ప్రశ్నలు- కార్యక్రమం 1.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** ఈరోజు జాన్ ఆంకెర్ బర్గ్ షోలో హైస్కూలు రోజుల్లో సంఘారాధనలకు క్రమంగా హాజరయ్యే యువతలో 70 శాతం కాలేజీకి లేక యూనివర్సిటీకి వెళ్లినప్పుడు క్రైస్తవ విశ్వాసంలోంచి వెనక్కి జారిపోతున్నారని, గణాంకాలు స్పష్టంగా తెలుపుతున్నాయి. విశ్వాసంలో పెరిగిన వీరు దాన్ని ఎందుకు వదిలిపేస్తున్నారు? యూనివర్సిటీలో చేరగానే తాము యిప్పుడు సండేస్కూల్లో లేమనే సంగతిని విద్యార్థులు వెంటనే గ్రహిస్తారు. యేసు ఎవరనే విషయాన్ని, క్రైస్తవ్యం ఎలా ప్రారంభమయిందనే అంశాన్ని ప్రొఫెసర్లు ప్రశ్నిస్తుంటారు. యేసు మృతుల్లోంచి లేచాడని ఎలానమ్మడం? బైబిలు ఎలా రూపొందింది? బైబిల్లోని సమాచారాన్ని మనం నమ్మవచ్చునా?

జ్ఞానయుక్తమైన అనుమానాల వలన తమ విశ్వాసాన్ని వదిలి పేశామని 32 శాతం క్రైస్తవ విద్యార్థులన్నారు. విశ్వసించడంపైన వారినిప్పుడు నమ్మకం కలగడం లేదు. జవాబు చెప్పలేని ప్రశ్నలు చాలా ఎక్కువగా ఉన్నాయని వారు తలుస్తున్నారు.

యేసు నిజమైన దేవుని కుమారుడని తాము నమ్మడం లేదని 63 శాతం యువక్రైస్తవులన్నారు.

యేసు పునరుత్థానుడయ్యాడని తాము నమ్మమని 51 శాతం ప్రజలన్నారు.

68 శాతం పరిశుద్ధాత్మ ఉన్నాడని నమ్మమని చెప్పారు.

కేవలం 33 శాతం, తాము పెద్దైన తర్వాత తమ జీవితాల్లో చర్చికి ముఖ్యత్వం ఉంటుందన్నారు.

ఐతే ఈ ఆలోచనల్ని మార్చగలము. క్రైస్తవేత్తర యూనివర్సిటీలో చేరినప్పుడు నా మనసులోని విశ్వాసాలన్ని సవాలు చేయబడిన సంఘటన నాకు గుర్తున్నది. కనుక, విశ్వాసంలోంచి పడిపోకుండా ఉండేందుకు మీ బిడ్డలు యూనివర్సిటీలో చెరక ముందు నేర్చుకో వలసిన సంగతులని, ఈ కార్యక్రమంకు పేరు పెట్టాను. ఈ కార్యక్రమం కేవలం విద్యార్థులకే కాదు, క్రైస్తవేత్తరులతో కలిసి ఉన్న ప్రతీ క్రైస్తవునికీ అవసరం.

ఈనాటి అంశాన్ని చర్చించే అతిథి డా. డార్రెల్ బోక్ ఈయన నేడు దేశంలో యేసు చరిత్రను బోదించే పండితులలో ముఖ్యుడు, ప్రపంచ వ్యాప్తంగా లోకా సువార్తను అపోస్తలుల కార్యాలను బోధించే పండితుల్లో ఒకరు. డల్లాస్ థియోలాజికలు సెమినరీలో కొత్తనిబంధన అధ్యయనాలను బోధించే సీనియరు ప్రొఫెసరు. 30 పుస్తకాలను రచించారు. ABC, CNN, FOX, Discovery చానళ్లలో ప్రసంగించారు. ఈ జాన్ ఆంకేర్ బర్గ్ ప్రత్యేక కార్యక్రమంలో కలుసుకొమ్మని ఆహ్వానిస్తున్నాము.

***

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మా కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నాం. మీరు మీ బిడ్డలను యూనివర్సిటీకి పంపించినప్పుడు, వారికి, యేసును గురించి, దేవుడు, బైబిలును గురించి ఆ ప్రొఫెసర్లు ఏమని చెబుతారను కుంటున్నారు. క్రైస్తవేత్తర సిద్ధాంతాల్ని బోధిస్తారని తలుస్తారు. ఐతే "నేను నా బిడ్డను కాలేజీకి పంపితే, అతడిలో విశ్వాసమే నశించిపోయిందని" పలువురు తల్లిదండ్రులు చెప్పడానికి కారణం, పిల్లలు విశ్వాసానికి సంబంధించిన ప్రశ్నలకు జవాబులు చెప్పారని గుర్తించారా? ఎలా వాదించాలో వారికి తెలియదు. ఆ సంగతులకు వారినీ, మిమ్మల్నీ సిద్ధపరచేలా ఒక కార్యక్రమం తయారు చేయబోతున్నాం. ఒక తేలికైన అంశాన్ని తీసుకుంటాం. అదేమిటనగా, ప్రధమ క్రైస్తవులు యేసును గురించిన ఏ యే సంగతులను నమ్మారు. డార్రెల్ మీరు వివరించండి. ఇలాంటి విమర్శకులు, మీరే నాస్తికులైన ప్రోఫెసరైతే, ఇప్పుడా కాలేజీలో చేరిన విద్యార్థులకు ఆదిక్రైస్తవుల్ని గురించి ఏమని చెబుతారు. వారికి ఏ మీ తెలియదు. నిమ్మడిగా నేర్చుకోవాలి. సమయమౌతుంది. వివరించండి.

**డా. డారెల్ బోక్:** చూడండి. విద్యార్థులిక్కడ ఏ సంగతుల్ని వింటారంటే, కొత్త నిబంధనలోని కొన్ని అంశాలు, ఆ తరువాత జరిగిన సంగతుల్ని ప్రతిఫలిస్తూ, యేసుకు వీటితో ఎలాంటి సబంధం లేదని గుర్తిస్తారు. యేసు గొప్ప ప్రవక్త మాత్రమేనని కొనదరంటారు. యేసు నీతిని గురించి ప్రజలకు బోధించాడంటారు. యేసు లోకం అంతమయ్యే అంత్య దినాలను గురించి తెలిపాడని మరికొందరు చెబుతారు. తాను యేసయ్యనని ప్రకటించుకున్న సంగతిని కొందరు ఒప్పుకుని, ఆయన అధికారంతో చేసిన సువార్త సేవ దేవుని ప్రణాళికలో ఒక భాగమని చెబుతారు. తాను దేవుని

కుమారుడని ఆయన ప్రకటించుకున్న సంగతిని మాత్రం చెప్పకుండా, దానిని మాత్రం వదిలి వేస్తుంటారు పలువురు దీన్ని ప్రస్తావించరు.

కొత్త నిబంధనలో మనం చూస్తున్న క్రైస్తవ వేదాంతం. యేసు క్రీస్తు అధికారంలోని ఉరవడలోంచి, ఆయన మరణం తర్వాత కలిగిన నిరాశలోంచి వచ్చిందని వాదిస్తున్నారు. ఆ తర్వాత సంఘంలోనికి వచ్చిన ప్రజలు "మన మిప్పుడేం చెయ్యాలి? మన మెస్సయ్యను పోగుట్టుకున్నాం కదా, అన్నారు. కనుక పునరుత్థానంతో అనేక వేదాంత పరమైన ఆలోచనలు పైకిలేచి కొత్త విధానంలో ప్రవేశ పెట్టబడి కాలక్రమంలో అభివృద్ధి చెంది. యేసును మునుపు లేని ఉన్నత స్థానానికి పైకి లేపాయి. దీన్నే మనం కొత్త నిబంధనలో చూస్తున్నాం".

క్రైస్తవ సిద్ధాంతం అభివృద్ధి చెందడానికి, టెలిఫోను ఆటకూ సంబంధమున్నదన్నారు. ఆస్ట్రేలియాలో, న్యూజిలాండులో దీనికున్న పేరు నాకు చాలా బాగానచ్చింది. వారు దీన్ని చైనీస్ విశ్పర్స్ అంటున్నారు. ఆట ఎలా సాగుతుందంటే, లైనులో మొదటి వ్యక్తి ఒక మాటను ప్రక్క వానికి చెప్పగా, అతడు ఆ ప్రక్కవానికి చెప్పుకుంటూ పోగా, చివరిగా ఆ మాట పూర్తిగా మారిపోతుంది. ఇక్కడ బైబిలులో ఏం జరుగుతున్నదంటే, బొడ్డును కోసి బిడ్డను వేరు చేసినట్లు అయ్యింది. యేసుతో మనం ప్రారంభించిన స్థలానికి, బైబిలు కథకూ సంబంధాన్ని తెంచారు. సంబంధంలేదు. ఇక్కడ వెళ్ళు కలవడం లేదు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** నిజమే మన మొక పార్టీకి వెళ్లి. ఒక సంగతిని ప్రక్కవాని చెవిలో గుసగుసలాడితే ఒక్కొక్కరి చెవుల్లోకి సాగి, చివరి చెవికి చేరితే, అది మారిపోతుందని అందరికీ తెలుసు. ఇక్కడ వారేమంటున్నారంటే, యేసు ప్రారంభంలో కొన్ని అద్భుతకార్యాలు చేశాడు. కొన్ని సంవత్సరాలు గడిచిన తర్వాత, అనేక సంవత్సరాలైనా తర్వాత వందేళ్ళ తర్వాత, రెండొందలేల్లతర్వాత, వీటిని గురించి పుస్తకాలలో వ్రాసినప్పుడు. ఈ సంగతుల రూపం మారిపోయింది. కనుక మొదటి యేసు రూపం ఈ రూపంతోటి కలవడం లేదు.

**డా. డారెల్ బోక్:** కనుక బైబిలు కొన్ని సంగతుల్ని చెబుతున్నదంటే అవన్నీ సత్యాలని నమ్మాల్సిన పనిలేదు. కనీసం, తరగతుల్లో ప్రొఫెసర్లు ఈ విధంగా పాఠం చెబుతున్నారు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఔను, ఎందుకంటే టెలీఫోను ఆటలో ఇది ఒక భాగమని మీరు మనకు వివరణనిస్తుంటారు. అంతిమ ఫలితం ఇక్కడ కనిపిస్తున్నది. దాన్ని కొంచం అభివృద్ధి చేశారు. కొద్దిగా జోడించారు.

**డా. డారెల్ బోక్:** అది మృదువుగా ఉండొచ్చు. చెప్పబడిన మాటలకు యేసు చేసిన పనులకు సంబంధం ఉండే ఉంటుందని అనవచ్చు. కనుక కల్పితం అనుకో కాదని చెబుతారు. ఆ ఆలోచన కాలక్రమంలో ఏవిధంగా మారిందో, దాన్ని కూడా వారు జాగ్రత్తగా వెతికి కనుగొంటారు. ఇక్కడ అంశమేమిటంటే, చివరిగా మిగిలిపోయి బైబిలు వ్రాయబడిన సంగతులు, మొదటి శతాబ్దపు చివర్లో వచ్చిన సిద్ధాంతపు ప్రతిబింబం- యేసు. ఆయన శిష్యులు ప్రారంభంలో చేసిన సేవను ఇది మనకు తెలియజేస్తుంది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఔను, నేను కాలేజీలో చదివిన రోజులు గుర్తొస్తున్నాయి. 30-40 యేండ్ల క్రితం. అక్కడ, ప్రొఫెసర్లు ఇదంతా రెండొందల సంవత్సరాల తర్వాత వ్రాయబడిందని, సువార్తలు రెండొందల సంవత్సరాల తర్వాత వ్రాయ బడ్డాయనే వారు. విరామం వెనక్కి వెళ్ళింది. ఈ విరామం గురించి వివరించండి. ఈ విరామం వెనక్కు జరిగింది.

కొత్త నిబంధన పుస్తకాలు వెలుపలికి వచ్చిన కాలాన్ని గురించి పలువురు చెబుతున్నారు. యేసు 30 లో చనిపోతే, పౌలు పత్రికలు 45,50,60- అతడు 65 లోను, పేతురు 66 లో, యోహాను 95 లో మరణించారు. ఈ కాలంలో అపోస్తులులందరూ చనిపోయారు. వారి బోధల ఆధారంగా వారు పుస్తకాలను రాసియుంటే, ఎలా అలోచించి చూచినా, 95 లోపల ఈ పుస్తకాల రచన ముగిసిపోయింది.

**డా. డారెల్ బోక్:** మనకు అనుకూలించే తేదీలను చూస్తే కనీసం ఇరవైఏళ్ల విరామమున్నది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఔను. ఎసుకూ, రచనా కాలానికి 20 యేండ్ల విరామం కనుక ఈ విరామంలో అనేక కట్టు కథలు వచాయని ఆ ప్రొఫెసర్లు చెపాలి. ఆ తర్వాత మళ్ళీ మనం వెనక్కెలతాం. యేసు పన్నెండుగురు శిష్యుల నేర్పరుచు కున్నాడు. ప్రజలు వారినంగీకరించారని మనకు తెలుసు. పస్కా పండుగ ముగిసిన తరువాత పెంతెకోస్తు దినాన వారు సువార్త ప్రకటించారు. మూడు వేల మందికి రక్షణ, తర్వాత శిష్యులు రోమా సామ్రాజ్యంలో 15 జాతుల ప్రజలకు సువాత బోధించారు.

**డా. డారెల్ బోక్:** చూడండి. మీరిప్పుడు చెప్పిన సంగతులన్ని చర్చకు తగిన అంశాలే.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఔను. నేనేంచెబుతున్నానంటే, లేఖనాలలో ఉన్న ఈ సంగ్రహ సిద్ధాంతాలలో కొన్నిటిని గురించి మాకు వివరించండి అంశాన్ని చెబుతున్నా దైవావేశముతో ఎలాంటి తప్పులు లేకుండా కలిగినది గనుక బైబిలును నమ్మమని మేము చెప్పడం లేదు. మేము ఏం చెబుతున్నామంటే - మేము మీకు చూపించబోతున్న ఈ చారిత్రాత్మకమైన పత్రికలు, పుస్తకాలు ఆది క్రైస్తవుల మధ్య జరిగిన సంగతులను తెలిపే మొదటి చారిత్రక ఆధారాలనే సంగతిని మాత్రం చెబుతున్నాము.

**డా. డారెల్ బోక్:** ఈ సంగతిని మాత్రం దాదాపు అందరూ అంగీకరిస్తున్నారు. అనగా, కొత్త నిబంధనలో ఉన్న సంగతులే మనకు దొరికిన ఆధారాలలో అతిపాతవి. ఐతే ఇవి అతిపురాతన ఆధారాలని కొందరు తోమా సువార్త వంటి ఇతర పుస్తకాలను కూడా వీటి ప్రక్కన పెట్టి అవికూడా ఇంతే పాతవంటున్నారు. ఇది పెద్ద చర్చగా మారింది. ఇక్కడ అంశమేమంటే, పౌలు వ్రాసిన మొదటి పత్రికలకు ఇరవై ఏళ్ళ విరామమున్నది - 90 దశకంలో ఎప్పుడో వ్రాసిన యోహాను సువార్త వరక. కనుక మనం 60 ఏళ్ళ ముందుకు వెళ్లాం. ఐతే సువార్తలు 60 దశాకానికీ, 90 దశాకానికీ మధ్య ఉంచబడినాయి. కొందరు వీటిని 80 లలో 90 లలో ఉంచారు. కనుక 30 నుండి 50 వరకు, 60 వరకు యేసు సువార్తను గురించి మాట్లాడుతున్నాం. విరామాన్ని చూడమనే వాదం. ఈ విరామంలో ఏమైనా జరగోచ్చు. ఈ

అధారాలనేవి, సంఘటనలు అనుభవాలపై ఆనుకుని ఉన్నాయనే అంశాన్నే మేమిక్కడ గట్టిగా సూచిస్తున్నాం. సువార్తలలో వ్రాయబడిన వేదాంతపు ప్రారంభ దశతోటి రచనా కాలాన్ని పోల్చి తికమక పడకండి.

మొదటి నుండి యేసు క్రీస్తు విశ్వాసుల తోటి సంబంధం లేకుండా ఉంది ఉంటే. పౌలు రాసినట్లుగా అతడు మీరు మనసు పొంది ఉండేవాడు కాదు. కనుక ఈ సంఘటనలు ఒక దాని వెనుక ఒకటి జరిగాయి. దీనిని దృవీకరించే వచనాలు ఉన్నాయి. మీరు ప్రస్తావించిన మొదటి కొరింథీ 15 లోని వచనాలు. రోమా 1:1-4 వంటి వచనాలు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** వీటిల్లో రెండిటిని చూపిద్దాం. ఐతే ఇవి ప్రథమ ఆధారాలని ఇక్కడ చెబుతున్నాను. మీరు నాస్తికులైనా, క్రైస్తవులైనా, ఏమైనా, సాక్షాల విషయంలో మనం ఇంత వెనక్కే వెళ్లగలం.

**డా. డారెల్ బోక్:** మీరన్నది నిజం ప్రజలేమి చేస్తున్నారో, చెబుతున్నారో తెలుసుకోవాలనుకుంటే, మన వద్ద నున్న సాక్ష్యం ఇదొక్కటే. ఇప్పుడు, నాస్తికుడు వచ్చి ఇతర సంగతులు కూడా జరిగా యంటాడు. ఆకాలంలో ప్రజలు ఇతర అంశాలను కూడా నమ్మారు. ఐతే ఆ అంశాలను నిరూపించే ఆధారాలను చూపించలేకపోయారు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఊ మేమేం చేయదలచామంటే, ఈ సమాచారాన్ని ఈ సాక్ష్యాన్ని వాడుకుని, ఆ సమయంలో ఇరవై యేండ్ల తరువాత ఆ చిన్న విరామంలో, ఆది క్రైస్తవవులేమని చెప్పారని అడుగుతున్నాం. అనగా, ఇక్కడ ఇరవై సంవత్సరాల విరామం ఉన్నట్లైతే, ఇరవై ఏండ్లలో మన మెక్కడుంటా మనేది తెలియాలి.

**డా. డారెల్ బోక్:** ఆ కాలపు క్రైస్తవ సంఘంలో ఏంజరుగుతున్నదనే విషయాన్ని, సంఘం ఎలాంటి సమస్యల్ని ఎదుర్కొంటున్నదనే అంశాన్ని ఈ పురాతన గ్రంధాలలో ఉన్న సంగతులు మాత్రమె మనకు తెలియజేస్తున్నాయి. కనుక ఈ పురాతన గ్రందాల వద్దకు తప్ప ఎక్కడికి వెళ్ళినా ఏమి ఫలితం ఉండదు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** సరే, మీరు వివరించ వలసిన మరొక అంశమున్నది. మొదటి కొరింథీ 8. ఐతే మొదటి కొరింథీ క్రీ. శ. 55లో వచ్చింది. అంటే యేసు మరణించిన పాతికేళ్ళ తర్వాతి సంగతి మాట్లాడు తున్నాం. పౌలు కొరింథీ యులకు వ్రాస్తున్నాడు. లోకమందు విగ్రహము వట్టిదనియు, దేవుడొక్కడేననియు ఎరుగుదుము. దేవతలనబడిన వారును ప్రభువులన బడిన వారును అనేకులున్నారు. దేవతలన బడినవి యున్నను, మనకు ఒక్కడే దేవుడున్నాడు. ఆయన తండ్రి. ఆయన నిమిత్తమై మనము ఉన్నాము. మన ప్రభువు క్రీస్తు ఒక్కడే. ఆయన ద్వారా సమస్తము కలిగెను. మనం ఆయన ద్వారా కలిగితిమి. ఐతే నాస్తికులు దాన్ని మరోరకంగా మార్చి ఇతర దేవతల్ని తెస్తుంటారు. ఇక్కడేం జరుగుతున్నది?

**డా. డారెల్ బోక్:** ఇక్కడేం జరుగుతున్నడాంటే, మన వివిధ మతాల లోకంలో, గ్రీకు, రోమను ప్రపంచంలో, అనేక దేవుళ్ళను ఒకే కాలంలో ఆరాధించే సంస్కృతిలో జీవిస్తున్నాము. వీటన్నిటికీ దీనిలో ఇమిడి ఉన్నది. ఇక్కడ ఒకే వచనంలో యేసు క్రీస్తునూ దేవుడినీ కలిపి, వారిద్దరూ సృష్టి కర్తలుగా తెలియ జేయబడుతున్నారు. యేసు సృష్టింప బడలేదు. దేవదూత సృష్టించబడినది. కొందరు ఇలా చెబుతుంటారు. యేసు హెచ్చింపబడి ఉన్నత పదవికి

చేరుకున్నాడు. మొదట దేవదూతగా ఉంది చివరకు దేవునికుడి పార్శ్వమున కూర్చున్నాడు. లేదు ఇది కుదరదు. ఆది కాలంనుండి సంఘం యేమని చెబుతున్నదంటే, - యేసు క్రీస్తు సృష్టికర్త పరలోకపు సృష్టికార్యంలో ఆయన ఒక భాగమై ఉన్నాడు. ఆయన సృష్టింప బడిన వాడు కాదు. ఆదిసంభూతుడు. సృష్టికి ముందునుండే ఉన్నాడు. ఆయన మహాజ్ఞాని ఆదికాలంనుండి గ్రంధాలలో ఉన్న పండితుల అభిప్రాయాలను ఈ వచనాలు సంగ్రహంగా తెలుపుతున్నాయి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** సరే ఇప్పుడు చిన్న విరామం తీసుకుందాం. తిరిగి వచ్చిన తర్వాత మీకు మరిన్ని అంశాల్ని తెలుపుతాం ప్రధాన సిద్దాతాలలోని ముఖ్యమైన భాగమిది, అందరు క్రైస్తవులకు ఉన్న ముఖ్య విశ్వాసాల్ని కొత్త నిబంధన 27 పుస్తకాలన్నిట్లో కనుగొనగలం. ఈ ముఖ్యమైన విశ్వాసాలు దీన్లో ఉన్నాయి. ఆరంభంలో నుండే ఉన్నాయి. యేసు మానవునిగాను దేవుని గాను మొదట్నుంచి ఉన్నాడనే అంశాన్ని చూద్దాం. చూస్తూనే ఉండండి. తిరిగి వచ్చిన తర్వాత దాన్నిగురించి చర్చిద్దాం.

***

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మంచిది మళ్ళీ వచ్చాం డా. డారైల్ బొక్ తోటి చర్చిస్తూ ఈ ప్రశ్నను అడుగుతున్నాము. యేసు మాటలను ఆది క్రైస్తవులు విశ్వసించారని మీకెలా తెలుసు. యేసు ప్రక్కనే ఆకాలంలో జీవించిన ఆది క్రైస్తవులు ఏ మాటల్ని నమ్మారో మీకెలా తెలుసు? వేటిని నమ్మారు? ఎంత వెనక్కెళ్ళగలం? కొన్ని ఆధారాలను మేము పరిశీలిస్తున్నాం, ఆనాటి క్రైస్తవులు విశ్వాసించిన పురాతన చారిత్రిక ఆధారాలను ఇది తెలుపు తున్నది. ఐతే, యేసు క్రీస్తునో ఆయన దేవుడనే అంశాన్ని ఆనాటి విశ్వాసులు కల్పించి పుస్తకాల్లో రాశారని కొందరంటున్నారు. మనకు లభించిన ప్రధమ సమాచారం ఇదేనని మీరు తెలుసుకోవాలి. ఇప్పుడు రోమా 1:1-6 ను గమనిద్దాం. క్రీ. శ. 57 ఇది వచ్చింది. యేసు 30లో మరణిస్తే ఇరవై ఏడేళ్ళ తర్వాత ఇది వచ్చిందన్న మాట. "యేసు క్రీస్తు దాసుడును, అపోస్తలుడుగా నుండుటకు పిలువబడిన వాడును, దేవుని సువార్త నిమిత్తము ప్రత్యేకింప బడిన వాడునైన పౌలు దేవుని ప్రియులకు వ్రాయునది". దీన్ని వినడం. "యేసు క్రీస్తు శరీరమును బట్టి దావీదు సంతానముగాను" అనగా ఆయన మానవుడు, "మృతులలో నుండి పునరుత్థానుడైనందున పరిశుద్ధమైన ఆత్మనుబట్టి దేవుని కుమారుని గాను. అధిక ప్రభావముతో నిరూపింపబడెను". డారైల్ దీన్ని గురించి చెప్పండి.

**డా. డారెల్ బోక్:** చూడండి. ఇది బైబిలు సిద్ధాంతం. ఇది మొదటి కొరింధీ 15 లా ఉన్నది. మనకు లభించిన ప్రధమ సాక్ష్యులలో ఒకటైన దీనిని సంఘంలోని ప్రతి ఒక్కరూ తెలుసుకున్నారు. వెతిల్లో కొన్ని సిద్ధాంత పరమైన అంశాలు. మరికొన్ని కీర్తనలు లేక పాటలు. ఇక మూడవ వర్గం సంస్కారాలు, ప్రభువు రాత్రి భోజనం, బాప్తీస్మం వంటివి. అన్నిట్లో ప్రధాన సిద్ధాంతం ఉన్నది. ప్రారంభకాలంలో మొదటి నుండి ఇవన్నీ లోకంలో ఉన్నాయి. ఈ వచనంలో ముఖ్యాంశంమేమిటంటే, దావీదు సంతానముగా యేసు క్రీస్తు మానవునిగా కనబడతున్నాడు. నిరూపించబదినాడనే

వచనం. ఆయన దేవునికుమారునిగా ఇక్కడ నిరూపింప బాదినాడు. పునరుతానం వలన దేవుని కుమారునిగా చూపించబాదినాడు. ఎందుకంటే పునరుతానంతో దేవుడు యేసు చెప్పిన మాటల్ని రుజువు చేశాడు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఔను, దత్తత తీసుకోన బడ్డాడని వాక్యం చెప్పడం లేదు. ఆ మాట వాడబడలేదు. మరో మాట వాడారు- నిరూపించబడినాడు.

**డా. డారెల్ బోక్:** నిజమే, దిక్చక్రమ భూమి, ఆకాశాలు విడిపోయే స్థలాన్ని తెలియజేస్తునట్లుగా క్రీస్తు పునరుత్థానం ఆయన ఎవరనేది తెలుపుతున్నది. ఇది రహదారి పలకాలాగున్నది. "యేసు అనగా ఈయనే. ఇదేమిటనేది గమనించండి".

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఔను. ఇది పట్టుకుంటుంది. అనగా పునరుత్థానం ఇదొక ముఖ్యంశాన్ని చెబుతున్నది. ఐతే కొందరు, "ఇరవై ఏళ్ళలో వారు ఈ కథను కల్పించి చెప్పారంటారు".

**డా. డారెల్ బోక్:** ఈ సిద్ధాంత పరమైన ఉదంతం, ఈ ఆది కాలం వరకు వెళ్తున్నది. మరల మనం పౌలు అనుభవం వద్దకు వస్తున్నాం 30 దశకంలో ఈ సంఘటనలు జరిగిన రెండేళ్ళలోపల పౌఉలుకు ఆ అనుభవం కలిగింది. అతడు యేసును దమస్కు మార్గమున చూచినా వెంటనే, అతడు పూర్తిగా మారిపోయాడు. ఎందుకంటే, యేసు దేవుని కుడి పార్శ్వమున కూర్చుని ఉన్నాడని అతడికి బాధించబడింది. ఎందుకంటే యేసు సజీవునిగా ఉన్నాడని, సమాధిలో యేసు లేడనీ, పునరుత్థానుడైనాడని అపోస్తలులు ప్రజలకు ప్రకటిస్తున్నాడు. కనుక పౌలు సందేశం అపోస్తలుల సందేశంతోటి కలుసుకున్నది. దాదాపు 20 నుండి 60 సంవత్సరాలు సాగినదని చెప్పిన విరామం, ఒక్క సారిగా మూసుకుని పోయింది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఔను, సరే ప్రజలారా! మీకు పాటలు ఇష్టం. ఔనా? లేఖనం రాకముందు ఆది క్రైస్తవులక్కూడా పాటలంటే ఇష్టం. సరే. ఆ పాటలలో కొన్ని లేఖనాలయ్యాయి. ఒక వచనాన్ని చూద్దాం. ఫిలిప్పీ రెండవ అధ్యాయం చెబుతున్నది. "ఆయన దేవుని స్వరూపము కలిగిన వాడి యుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచి పెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదు గాని మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని తనను తానే రిక్తునిగా చేసుకొనెను. ఆకారమందు మనుష్యునిగా కనబడి సిలువ మరణము పొందునంతగా తగ్గించు కొనెను. అందుచేత, పరలోకమందున్న వారిలోగాని. భూమి మీద ఉన్నవారిలో గాని, భూమి క్రింద ఉన్నవారిలో గాని, ప్రతివాని మోకాలును యేసు నామమున వంగునట్లును, ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసు క్రీస్తు ప్రభువని ఒప్పుకోనునట్లును, దేవుడు ఆయనను అధికముగా హెచ్చించెను". ఇది ఒక కీర్తన.

**డా. డారెల్ బోక్:** ఇది ఒక కీర్తన. కనీసం మనం అలాతలుస్తున్నాము. ఇది కీర్తన కాకపోతే, బైబిలు సిద్ధాతమైనా అయ్యుండాలి. ఈ వాక్యంలోని అంశం ఎంతో ప్రత్యేకమైనది. ఈ వచనాల్లోని చివరి భాగం, ప్రతి మోకాలు వంగడం, ప్రతి నాలుక ఒప్పుకొనడం - ఇది యెషయా 45 లోని భాషలాగున్నది. ఇక్కడ దేవుడొక్కడే అనే అంశాన్ని బలంగా

సమర్ధించే హెబ్రీలేఖనాలలో ఈ యెషయా 45 అధ్యాయం, చాలా ముఖ్యమైనదాని మనం చెప్పగలం. ఆది సంఘంలో లేఖనాలున్నాయి. వారికి హెబ్రీ లేఖనాలున్నాయి. ఐతే అప్పటికింకా కొత్త నిబంధన రాలేదు. కనుక కొత్త నిబంధన సిద్ధతాలు లోకంలోకి రాకముందే, వారు ముందే దాన్ని ఎలా బోధించగలిగారు? ఈ ప్రశ్నకు మేము ప్రేక్షకులకు జవాబు చెబుతున్నాం.

ఇతరుల్ని లెక్కచెయ్యకుండా విరామ కాలంలో దీన్ని తెచ్చారనుకో కూడదు. ఆది కాలంనుండి ఉన్న వేదాంతాన్నే వారు అభివృద్ధి చేస్తూ ఉన్నారు. పారంభకాలంనుండి ఈ వేదాంతం ఉన్నది. సంఘ ఆరాధనల్లోవారు అంశాన్ని తెలియజేసేందుకు ప్రజలముందు ఈ కీర్తనలు పాడుతున్నారు. ఇక్కడ ఏంజరిగిందో గమనించండి. ఇశ్రాయేలు దేవుడు - ప్రతి మోకాలు వంగాలి, ప్రతి నాలుక ఒప్పుకోవాలి. హెబ్రూ లేఖనాలు చెబుతున్న సమాచారం ఇదే. ఇప్పుడీ సందేశాలు, కీర్తనలు, ఈ మహిమలో యేసు క్రీస్తుకు కూడా భాగం ఉండేలా వర్ణించ బడుతున్నాయి. దాని ఫలితంగా, ఇక్కడ ఈ వాక్యభాగంలో, సంఘ ఆరాధనలలోను. కాపరుల బోధలలోను, వారు చూస్తున్న సేవా పరిచర్యలలోను. దేవాలయంలో పాడుతున్న కీర్తనలలోను, పాటలలోను, యేసు క్రీస్తు దేవుని కుడి పార్శ్వమున ఉంచబడుతున్న విషయాన్ని గమనించగలం.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఊ, కొందరు విమర్శకులు, ఈ అభివృద్ధిచెందినా యేసు క్రీస్తు బోధలు మూడవ, నాల్గవ శతాబ్దంవరకు, లోకంలో పెద్దగా విస్తరించలేదంటున్నారు. కొలస్సీ పత్రికలోని ఒక వచన్నాన్ని చూపించి దాన్లోని వేదాంతాన్ని వివరిస్తాను కొలస్సయులకు 1:15 "ఆయన (అనగా యేసు) అదృశ్య దేవుని స్వరూపియై సర్వ సృష్టికి ఆది సంభూతుడై యున్నాడు. ఆకాశమందున్నవియు, భూమియందున్నవియూ , దృశ్యమైనవిగాని, అదృశ్యమైనవిగాని, అవి సింహాసనము లైనను, ప్రభుత్వములైనను, ప్రదానులైనను, అధికారములైనను, సర్వమును ఆయనయందు సృజింపబడెను". ఆయన ఆదిసంభూతుడనగా దాని అర్థం ఏమిటి?

**డా. డారెల్ బోక్:** అనగా ఆయనకు అధికారం ఉన్నదన్నమాట. ఆయన నిచ్చెనపై నున్నాడు. నిచ్చెనకుపై నున్న వ్యక్తికి సృష్టించే అధికార ముంటుంది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఆయన ఉన్నతుడు.

**డా. డారెల్ బోక్:** నిజమే, దీన్ని గురించే మనం మాట్లాడుతున్నాము. ఇక్కడ మన ఎదుట మొదటి కొరింధీ, 8 వ అధ్యాయం కూడా ఉన్నది. యేసు సృష్టికర్తగా వర్ణించ బడుతున్నాడు. ఈ వచనాలలో గమనించాల్సిన దేమిటంటే, కొన్నిసార్లు నాస్తికుడు వచ్చి పౌలు కొలస్సయులకు పత్రిక వ్రాయలేదంటాడు. దీనిని ఎంతమాత్రం నమ్మడు. మనకు మొదటి కొరింధీ, ఎనిమిది ఉంది. మొదటి కొరింధీయులకు పత్రికను పౌలు రాశాడని అందరూ అంగీకరిస్తున్నారు. పౌలు మొదటి కొరింధీయులకు వ్రాసిన పత్రికలో ఉన్న సంగతులే కొలస్సయులకు వ్రాసిన పత్రికలోనూ ఉన్నాయని పండితులు అంగీకరిస్తున్నారు. మనం పౌలు సిద్ధాతాలతో వ్యవహరిస్తున్నా మనేందుకు ఇది కూడా ఒక కారణం.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఔను. ఆయన మానవుడు, దేవుడు అంటున్న వచనాలు ఆయన సృష్టికర్త. ఇది నిజంగా అద్భుతం. ప్రభువు రాత్రి భోజనం గురించి మనకందరికి తెలుసు. సరే మరో ప్రథమ పత్రికను చూద్దాం. దీన్ని గురించి మీరేమన్నారు? ప్రభురాత్రి భోజనం గురించి పౌలు చెప్పిన మొదటి కొరింథీ పదకొండో అధ్యాయాన్ని చూద్దాం. నేను మీకు అప్పగించిన దానిని ప్రభువు వలన పొందితిని యేసు తాను అప్పగింపబడిన రాత్రి యొక రొట్టెను తీసుకొనెను. కృతజ్ఞతా స్తుతులు చెల్లించి దానిని విరిచి - యిది మీ కొరకైన నా శరీరము; నన్ను జ్ఞాపకము చేసికొనుటకై దీనిని చేయుడని చెప్పెను. ఆ ప్రకారమే భోజనమైన పిమ్మట ఆయన పాత్రను ఎత్తికొని - యీ పాత్ర నా రక్తము వలననైన క్రొత్త నిబంధన; మీరు దీనిలోనిది త్రాగునప్పుడెల్ల నన్ను జ్ఞాపకము చేసికొనుటకై దీనిని చేయుడని చెప్పెను.... ప్రభువు వచ్చువరకు ఆయన మరణమును ప్రచురించుదురు". ఏం జరుగుతున్నదిక్కడ?

**డా. డారెల్ బోక్:** ఇది ఆసక్తికరం. ఎందుకంటే, మరణానికి ముందు యేసు చేస్తున్న పనులకు ఇక్కడ అధిక ప్రాధాన్యత ఇవ్వ బడుతున్నది. తన జీవితము, తన బాధ్యత, లక్ష్యాలను గురించి యేసు, ప్రభువు రాత్రి భోజన సమయంలో చెప్పిన సంగతులు ఇక్కడ ఉన్నాయి. ఇక్కడ ఆసక్తికరమైన విషయమేమిటంటే, భోజన కాలంలో రెండు రకాల మాటలు కనిపిస్తున్నాయి. మత్తయి, మార్కులు, ఇది నా రక్తం వలననైన నిబంధన' అని వ్రాశారు. క్రొత్త నిబంధన అనలేదు. ఐతే లూకా, పౌలుల రచనల్లో 'క్రొత్త నిబంధన' అనే పదం ఉన్నది. ఈ వ్యత్యాసాన్ని ఎత్తిచూపించి కొన్నిసార్లు తప్పులు పట్టుతున్నారు. ఐతే ఇది నిజంగా వ్యత్యాసం కాదనే సంగతి గుర్తించండి. ఆకాలంలో స్థిరపరచ వలసిన ఒకేనిబంధన క్రొత్త నిబంధనయే కనుక మొదటి పాడ్ జాలంలో దాగి ఉన్న అర్థాన్ని ఆ తరువాత కొద్దిగా మారి వచ్చిన మాట, చాలా కచ్చితంగా, స్పష్టంగా చెబుతున్నది.

మాటల అపదజాలాన్ని ఒకదానికి వ్యతిరేకంగా మరొకదాన్ని ప్రయోగించడం చూస్తున్నాం. ఐతే వీటికి మధ్య ఎలాంటి సంబంధం ఉన్నదో తెలుస్తున్నది - ఇవి ఒకదానికొకటి వ్యతిరేకించడం లేదు ఇక్కడ కనబడుతున్న రెండవ అంశం- బాప్తీస్మంలోలాగే ఈ సంస్కారాలలో ముఖ్య సిద్దాంతం ఉన్నది. శుద్ధీకరించబడి మరల మనం జీవంలోకి ప్రవేశిస్తున్నాం, నూతన జీవంలోకి ప్రవేశించడం, నేను శుద్దీకరించబడినందున, దైవాత్మనాలోకిరాగలడు. రక్షణ పొందే అర్హతను దేవుడు నాకిచ్చినందువలన ఆయనతో కలిసి నడువ గలను.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** డార్రెల్ , ఇది మంచి అంశం వింటున్న శ్రోతల కోసం క్లుప్తంగా చెప్పండి. మీరు చెప్పిన అమ్శంలోని ప్రాధాన్యత ఏమిటి? ఆది క్రైస్తవులు విశ్వసించిన అంశంలో సాక్ష్యాలను వెతుకుతున్న విద్యార్థులకు ఇది ఎలా ఉపయోగపడగలదు?

**డా. డారెల్ బోక్:** సంగ్రహ కథనాలలోను, సిద్ధాంతాలలోనూ, పాటలలోను, కీర్తనలలోను, సంస్కారాలు, సంఘం పాటిస్తున్న ఆచారాలలోను, ప్రధానమైన వేదాంతందాగి ఉన్నదని మేమునొక్కి చెబుతున్నాము. ఈ ఆచారాలను ప్రతి ఒక్కరూ పాటిస్తుండేవారు. ఎవరో ఉన్నతకులస్తులకు మాత్రం, వారిని ప్రక్కకు తీసుకెళ్ళి రహస్యంగా మర్మాలను బోధించడం వంటిది కాదది. మర్మ జ్ఞాన క్రైస్తవ్యంలో దీన్నే బోధిస్తారు. ఈ సిద్ధాతం ప్రజలందరికి బోధించబడుతుంది. ఆది

సిద్ధాంతం ప్రధమ సిద్ధాంతం. క్రొత్త నిబంధన గ్రంధం ఏర్పడక ముందే ఈ సిద్ధాతం బోధించబడుతున్నది. ఈ ప్రధాన సిద్ధాతం ఆది కాలం నుండి ఉన్నాడని ఈ సంగతుల ద్వారా మనము తెలుసుకోగలము.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** సరే, వచ్చే వారం వేరే అంశంలో కేలదాం. మిమ్మల్ని మరొక ప్రశ్న అడుగుతున్నాను. ఆలోచించి చూడండి. యేసు లోకంలోంచి వెళ్లి పోయాడు. పన్నెండుగురు శిష్యులున్నారు. కొత్త నిబంధనలేదనుకోండి, యేసు క్రీస్తు మరణించిన తరువాత ఆది క్రైస్తవులు, పాత నిబంధన లేఖనాలకు ఉన్నంత అధికారం అపోస్తులులు వ్రాసిన పత్రికలు, పుస్తకాలకు కూడా ఉన్నదనే నిర్ణయానికి ఆ పురాతన కాలంలో ఎలా రాగలిగారు. క్రొత్త నిబంధాన్ గ్రంధంలో ఈ 27 పుస్తాకాలు ఎలా చేర్చబడ్డాయి? ఇది చాలా అద్భుతమైన అంశం. వచ్చేవారం అందరూ తప్పక చూడండి.

మరిన్ని కార్యక్రమాలను చూడటానికి మా ఉచిత

ది జాన్ ఆంకర్బర్గ్ షో app

"Pray to accept Jesus Christ" @JAshow.org ను చేసుకోండి.

కాపీరైట్ 2015 ATRI.